# సాయుజ్యం

(బసంత్ పంచమి 2010 ఉత్సవము సందర్భమున పూజ్య కె.సి.నారాయణ గారి ప్రసంగము)

మన గురువుగారు పలు సందర్భాల్లో మాట్లాడుతూ ఈ దివ్య పురుషుల జన్మదినాల్ని మనం సంతోషంతో కొనియాడుతు వుంటే భగవంతుని దివ్య ధార ఆకాశంలో చిల్లులు పడినట్లు కురుస్తూనే వుంటుందనేవారు. అందువల్ల ప్రతివొక్కరూ కూడా భగవంతుని స్మరిస్తూ, భగవంతునికి ఎంత తొందరగా చేరగలుగుతామో అనే తపనతో ప్రార్థిస్తూ ఈరోజులు గడపాలనేది ఆయనయొక్క ఆదేశము. ఎప్పుడైతే ప్రాణాహుతి మనల్ని కప్పుకొంటుందో అప్పుడు మన మనస్సు ఒక నిశ్చలమైన స్థితికి వస్తుంది. మాటలు కరువవుతాయి. ఎప్పుడైతే నిశ్శబ్ధతని అనుభవిస్తూంటామో, అంటే భగవంతుని మాటల్ని వింటూవుంటామో, అప్పుడు మనం మాట్లాడటం అనేది సభ్యత కాదు.

కానీ కొన్ని సాంప్రదాయాలున్నాయి. పదిమంది చేరినచోట భగవద్విషయం మాట్లాడాలి అనే ఒక నిశ్చయంతో మనం వుంటాం కాబట్టి, ఈ ఆచారం ఒకటుంది. పూర్వాన్నంలో గాని, అపరాన్నంలో గాని ఈ రోజు కొంతమంది వారి భావాల్ని వ్యక్తీకరించారు. అన్నీ ఉన్నతమైన భావాలే. అయినా ఎప్పుడైతే సాయుజ్యం వుందో మనమెందుకు సారూప్యం గాని, సామీప్యం గాని కోరాలి? పొందగలిగింది పొందిననాడు ముందుటి వున్న అడుగులు ఎందుకు మనం స్మరించుకోవాలి? అంటే మనలో ఎక్కడో కొంత వెలితి వుంది. పరిపూర్ణంగా మనం మన గురుదేవులకు అర్పించుకున్నా మనలో "మమ" అనే భావం పూర్తిగా పోలేదు. అది కడపటిదాకా కూడ ఉండేట్టుగనే వుంది. అందువల్ల "మమ" అనే మాటని శ్రీరామచంద్రజీకి మాత్రమే ఆపాదించగలిగితే ఒకవిధంగా మనస్సు నిర్మలమౌతుంది. నా గురువు అని చెప్పడం ఒకటి, మన గురువు అని చెప్పడం ఒకటి, విశ్వానికంతా కూడ గురువు అని చెప్పడం వేరొకటి. నా గురువు అని చెప్పడం వచ్చేటప్పటికి, ఈ "మమ" అనే దాన్ని ఆయనకి మాత్రమే ఆపాదిస్తుంటాము. అందుకని, "my Master" అని అప్పుడప్పుడు మనం చెబుతుంటాం. ప్రపంచానికంతా కూడా Master అయినా, అదేదో మన స్వంతమయినట్టు "my Master" అంటాము. అది కావాలి కూడ. లేకపోతే మన ఉనికికే ప్రమాదం. లయంలో వున్న సమస్య ఏమిటంటే ఉనికికి ప్రమాదం. సామీప్య, సారూప్యాల్లో ఆ బాధ లేదు. సాయుజ్యమనేది వచ్చేటప్పటికి ఈ బాధ వుంటుంది. Event Horizon లో ఏదో లేఖ, 1961 or 1962 సంవత్సరము కావచ్చు, ఈ స్థితుల గురించి చర్చ వుంటుంది, గురుదేవులకినీ మా పూజ్య పిత్రుల వారికిని. వీళ్లద్దరూ differ అవుతుంటారు. కానీ నేను వేదాంతపరంగా దాన్ని చర్చించలేదు. అటువంటి

చర్చ అనవసరమనిపించింది నాకు.  దానిగురించి ఎంతోకొంత Path of Grace లో వ్రాసాను, అదే ఎక్కువనుకుంటాను. ఎప్పుడైతే భగవంతుడు లేక మన గురువుగారు మన హృదయంలో వున్నాడు అనే ఒక భావన స్థిరంగా వుందో అప్పటికే మీరు సాయుజ్యం పొందినట్టే.  "I am a silencer" అని చెప్పేసేసి, "I don't speak, I only silence people" అని బాబూజీ గారు అనే వారు. "I am a silencer" అంటారయ్యా, అటువంటి సాయుజ్యం మనకుంది. నేను చెప్పేది కాస్త చతుర బాషణ అనిపించినా అది నిజమే. మనకు నిజంగనే సాయుజ్యం వుంది కాబట్టే మనకు అటువంటి భావాలు మనకొస్తాయి.

మనలో భావాలు నిమ్న తరగతికి చెందినవి చాలా వుంటాయి. కానీ అవన్నీకూడా ఒక్క నిముషంలో వెళ్ళిపోతాయి మనకు ప్రాణాహుతి వల్ల. మనయొక్క అనుభవంలో వచ్చిందేమిటంటే ధ్యానంలో కూర్చొంటాం, 10 లేదా 15 నిముషాలదాకా కూడా యిటువంటి భావాలు అలా మనల్ని అలజడిలో ముంచెత్తుతుంటాయి. ఏమయ్యా మనం ధ్యానానికని వస్తే యిటువంటి భావాలు అన్నీ వస్తున్నాయి, కొన్ని రాకూడని భావాలు కూడా వస్తున్నాయి ఏమిటి? నేను చేరలేకపోతున్నాను అనే ఒక తపనతో వుండే భావాలు వస్తే అది పరవాలేదు. మరీ దౌర్భాగ్యమైన భావాలు కూడా వస్తాయి. ఇది ఏమిటి? యిట్ల వస్తుందని మనం బాధపడుతున్నప్పుడు ఉన్నట్టుండి అదేదో కప్పినట్టు ప్రాణాహుతి ప్రభావము వల్ల ఏమౌతుందంటే, అన్ని భావాలు హఠాత్తుగా పడిపోతాయి. ఆ స్థితిలో చాలాసేపు వుంటాం మనము. తిరిగి ఎవరైనా "that's all" అనో లేకపోతే "ఓం" అనో, లేకపోతే మీరు ధ్యానం చేసినప్పుడు మీకై యిక చాలు అనే భావన వచ్చేటప్పటివరకు కూడా కాలయాపన ఎలా జరిగిందో మీకు తెలియదు. ఏదో వున్నట్టుండి కాలాతీతమైన స్థితికి వెళ్ళిపోతుంటాము మనం. ఈ కాలాతీతమైన స్థితిలో మనం గాని, మనయొక్క awareness గాని ఉంచగలిగితే అది మహాయోగము. అదే ప్రయత్నం కూడ. ఉన్నతమైన భావాలు అనేది సాధారణంగా మనకు ఒక సుఖం లాంటిది యిస్తుంటుంది, మంచి ఆలోచనలు వస్తున్నాయి నాకు అని. సద్భావ చింతనతో ఉంటున్నాను నేను అనుకొనేది ఒకవిధంగా మనకు మనమే, ఆ బాగున్నాను అని అనుకోవచ్చు.

నా ఉద్దేశ్యంలో నీచ ప్రవృత్తిలో వున్న భావాలే మంచివి. ఎందుకంటే అవి మనయొక్క చిన్నతనాన్ని తెలుపుతాయి. మనయొక్క అహంకారం తగ్గుతుంది. అదే మనకు ఉన్నతమైన భావాలు మాత్రమే వస్తుంటే మనమేదో అందరికంటే ఒక మెట్టు పైన వున్నట్టు, పైస్థాయిలో మనిషనుకొని మనకు అహంకారాన్ని పెంచుకొనే అవకాశం యిస్తుంది. పెద్దలు ఏం చెప్పేవారంటే, కష్టాలు కోరుకోవాలి కుంతీలాగా అని. కష్టాలు అనేది భౌతికంగా తీసుకుంటే అదొక రకం. మనకు ఎప్పుడైతే నీచప్రవృత్తిగలిగిన భావాలు వస్తాయో,

అంతకంటే కష్టము యింకేదీ లేదు మనకు,   అది మహా నరకము.  అటువంటివి కోరుకుంటే మనయొక్క చిన్నతనం,  మనయొక్క అల్పత్వం మనకి తెలిసొచ్చి శరణాగతి సులభమవుతుంది.  కానీ అట్లా కోరుకొనే ధైర్యం మనకెవ్వరికీ వుండదు.  ఒక చెడు భావన రావడంతోటే యిది ముందు పోతే చాలని.  నేను యింత నీచంగా అలోచించగలుగుతానా అని కూడ మనకు మనమే బాధపడి యింక చాల్లే ధ్యానమని లేచి వెళ్ళిపోతుంటాము.  ఇవన్నీ స్వానుభవాలే.  ఇవి నాకూ వస్తుంటాయి,  మీకూ వస్తుంటాయి. ఎందుకు వస్తుంటాయంటే ఈ ఆకాశంలో యిప్పుడున్న భావాలు ఎటువంటివంటివంటే  వాతావరణము అంతాకూడా 95 శాతం లేకపోతే 99 శాతం మనకున్నవి కామోద్రేకం కలిగినవి,  దౌర్జన్యం,  క్రూరత్వం,  అల్పత్వం, యివే వున్నాయి వాతావరణములో.  సద్భావాలేమీ లేవు.  మనం సద్భావం పైపు మనయొక్క మనస్సుని మరల్చగలిగినా యివన్నీ పైబడుతూ వుంటాయి. ఈ సందర్భంలో కూడ నేను మీకు Event Horizon చదవమని చెబుతాను.

22nd జులై 1961, “Though we are steady in our practice, we have not been able to attract really more liberation-loving souls, obviously they are fewer in number. The clouds of materialism are gathering and the atmosphere is becoming darkened in every way. At Tirupati itself I am feeling the gathering of these clouds in all walks of life and the Mission is to work in and through only a truly few. I am also feeling the weight of this. How long is this to last? Though the Master has stated the work of the Supreme Personality is over and He may well depart there is nothing that I can perceive today in the dynamic reorganization of the world or earth consciousness that even signs the trends towards truer spirituality. The persecution of the good goes on merrily and the adulation of the wicked makes it much worse. Humiliation of course may be the greatest glory- to whom? I am tempted to ask.”  This what he wrote about that and He replies to that “Your anubhava is correct that the atmosphere is growing darkened everywhere. I am also feeling the weight of it as you feel. A year or two back I observed the same thing but it cleared off. This condition is prevailing everywhere. The effect of the change of the world is percolating slowly. In viratdesh it is almost over. It can be brought down immediately” that's what Babuji says.  Now this letter is 1961, we are in 2010 now. I am not very sure, whether such a descent has happened and there is a change in the atmosphere.

నాకు తెలిసినంతవరకు వాతావరణం యింకా కలుషితమయ్యే ఉంది.  ఎక్కడ పట్టినా దోపిడీ,  దొంగతనం, అరాచకం. ఇవన్నీ చెప్పి మిమ్మల్ని బాధపెట్టాలని ఉద్దేశం నాకేమీ లేదు.  కానీ మనం మాత్రమే ఈ పరిస్థితిని

మార్చగలుగుతాం. మనయొక్క చిచ్ఛక్తి మాత్రమే దీనిని మార్చగలుగుతుంది. మన సాధన మాత్రమే దీనిని మార్చగలుగుతుంది. మనం కొద్దిమంది అయినా మన యొక్క ఆలోచనా శక్తి చాలా బలంగా వుంటుంది. ఎందుకంటే బాబూజీతో యింతకుముందు నేను చెప్పినట్లు సాయుజ్యత పొందియున్నాము కాబట్టి మనయొక్క ఆలోచనా శక్తి చాలా బలంగా వుంటుంది, ప్రత్యేకించి మనం నిర్మలీకరణం చేయదలచుకున్నప్పుడు. మన స్వార్థానికేదైనా కోరుకుంటే అది జరక్క పోవచ్చు. కానీ పరహితానికని, పరసుఖానికని ఈ ప్రపంచంలో నిర్మలీకరణం చేయాలంటే మాత్రం మనయొక్క చిచ్ఛక్తియే వీలుపడుతుంది. అసురశక్తి విజృంభించి వుంది. మనం వీగిపోరాదు.

9.00 P.M. ధ్యానము నా ఉద్దేశంలో చాలా ముఖ్యం. మిగతా పనులన్నీ మానుకొని యిది చేయాలి అని ఆయన ఆదేశించారు. మనమందరం కూడా ఏమాత్రం సంకోచం లేకుండా గురుభక్తి వున్నవారమనే చెబుతున్నాం. గురువు మాట పాటించనిది గురుభక్తి కాదు. నా సహోదరులు చాలామంది ప్రార్థన చేస్తారు. మనం పదే పదే మాట్లాడి దీని ప్రాముఖ్యత చెప్పడంవల్ల వాళ్ళే చూసి వుంటారు, వాళ్ళ ప్రక్కన వున్న వాతావరణం మారివుంటుంది ఈ పాటికి. కొందరు ఎదిగిన తరువాత కూడా, ఎదిగిన ఉన్నతమైన స్థితి భరించలేనంతగా వుంది వాళ్ళకి. ఎందుకంటే వాళ్ళ ప్రవృత్తి అటువంటిది. ప్రవృత్తి మార్పు చెందుతూ వుండగా కూడా ఈ మార్పు వద్దులే అని తప్పుకొనే వాళ్ళు కూడా వుంటారు. వాళ్ళని చూసి నిస్పృహ పడవద్దు. వాళ్ళని చూసి జాలీ పడవద్దు. వాళ్ళపట్ల నీకర్తవ్యాన్ని నిర్వర్తించు. వారికోసమే నీవు ప్రార్థించు, వాళ్ళు తప్పకుండా మారుతారు. అందరూ భగవత్స్వరూపులే, అందరూ భగవంతుని అంశలే. ఈ జ్ఞానం మనలో ఉన్నప్పుడు సాయుజ్యమనే దానికి నిజమైన అర్థము వస్తుంది. ఇది వేదాంత చర్చ కాదు నాకు. సాధారణంగా ఈ నాలుగు స్థితులు, సామీప్యము, సారూప్యము, సాలోక్యము, సాయుజ్యము అనేవి వేదాంతములో పదే పదే మాట్లాడుతుంటారు. జన్మతః మనము సాయుజ్యము పొందినవాళ్ళమే. సాయుజ్యమనేది మనం పొందేదేం కాదు, జన్మతః మనకుంది. ఆ భగవంతుడే మన హృదయంలో వున్నాడు. ఎప్పుడైతే హృదయంలో అయన ఉన్నాడనేది మనకు తెలుసో యింకా సాయుజ్యమేం కోరుకుంటారు మీరు? అదేదో యితర వస్తువనీ, అ వస్తువును మనము పోయి ఆలంగించుకోవాలని, యిటువంటి కవులయొక్క భావాలు మనల్ని చాలా చెడిపేసాయి. వాళ్ళు మంచికే చెప్పినారో లేక చెడుకే చెప్పినారో నాకు తెలియదు. కానీ పరిణామం మాత్రం చెడే. మనము పాపులము అనే భావన మానండి. ఎందుకంటే క్షాళన అని అనుకున్నప్పుడు మనమేదో పాపి అనే భావన వుంటుంది. మనం పాపులం కాము. మన హృదయంలో భగవంతుడు ఉండగా, మన హృదయంలో మనయొక్క గురువుగారు ఉంటుండగా మనమెందుకయ్యా పాపులమవుతాం. అప్పుడప్పుడూ మనకు అల్ప భావనలు వస్తుంటాయి. అది మన

తప్పుకాదు, వాతావరణ కాలుష్యమది. మనం వుండే చోటుబట్టి ఉంటుంది. అందుకనే మంచి సాంగత్యం యేర్పరచుకోండి. ఎప్పుడూ సత్సంగమే పాటించండి. సత్సంగానికి మీరు విలువివ్వాలి ఎక్కువగా. మన మిత్రులందరూ కూడా సత్సంగులై ఉండాలి. వీలైనంతవరకూ భగవంతుని ద్వేషించే వాళ్ళతో మనకు ఎటువంటి పరిచయము ఉండరాదు. ఎందుకంటున్నానంటే మన కార్యాలయములో అటువంటి వాళ్ళు వుండవచ్చు. వాళ్ళతో మనం మాట్లాడవలసిన అవసరమూ రావచ్చు. వాళ్ళను ద్వేషించవలసిన అవసరము లేదు. వాళ్ళకు దూరంగా వుండవలసిన అవసరం మాత్రము చాలా వుంది. పాశ్చాత్య ప్రభావము చాలా వుంది. పాశ్చాత్య ప్రభావమంటే పూర్తిగా భౌతికవాదము అని అర్థము. చాలా గౌరవంగా చెప్పే మాట అది. ఈ భౌతికవాదము చాలావరకు అణగద్రొక్కింది మనలో మంచిని. మనకు తెలుసు, ఏది మంచో తెలుసు. భగవంతుని నోరును అప్పుడప్పుడు కట్టేస్తుంటాము ప్లాస్టరు వేసి. ఆయనేదో పలుకుతున్నాడు లోపల్నుంచి, నీవు పలుకొద్దయ్యా అని అయనకు ప్లాస్టరు వేసేసి మనమేదో మన పని చేద్దామని. సాయుజ్యమనే దానిపైన మనకెంత నమ్మకమంటే భగవంతుడు ఎక్కడ పోతాడులే, వుంటాడులే, మిగతావన్నీ నేను చూసొస్తానని. ఇది మనకు జరిగే సమస్య.

మన మొహాన్ని మనం చూడలేము. అద్దాల ద్వారా చూడవచ్చు, Inversions కనబడుతుంటాయి. నీ మొహం నీకు కనబడదు. అట్లాగే మనలోపలున్న అంతరాత్మ కూడా కనబడడు. వాడే నీవైనప్పుడు ఎట్ల కనబడుతాడు వేరేగా. He makes masters అని ఎవరో చెప్పారు.

I don't think there is a necessity to make a master, we are masters. The only problem is we are not looking into that side of us.

పొగరుబోతు తనంగా చెప్పే మాట కాదు యిది. “అహంబ్రహ్మాస్మి” అనేది పొగరుబోతు తనంతో అనే మాట కాదు. అవును నేను ఎదుగుతున్నాను, నేను ఎదగ గలను అనే ఒక నమ్మకంతో చెప్పినమాట.

నిశ్శబ్ధత లో వున్న ఆనందాన్ని అనుభవించిన వాళ్ళు దాన్ని చెరపాలని అనుకోరు. అందుకే మనము ధ్యానం అయిన తరువాత గాని, ఆ ప్రేరణ లో ఉన్నప్పుడు గాని, దాని నుంచి బయట పడాలంటే మనకు ఎటువంటి యిష్టమూ వుండదు. ఎందుకంటే ఆ సమయంలో మనం మనలో వున్న గురువుగారితో ఐక్యం పొంది వున్నాం. అటువంటి సందర్భాన్ని మనం పోగొట్టుకోము. ఎప్పుడైతే ధ్యానం లో గురువుగారిపైన ధ్యాస లేకుండా, మనం పోవలసిన రైలు గాని, విమానము గాని, ticket book అయిందా లేదా

అనేదానిపైన వుంటే అప్పుడు మీకు సమస్య వస్తుంది. ధ్యానం అప్పుడు ఏమి చెయ్యాలో అది చేస్తే ఈ సమస్య రాదు. పలుసార్లు దీనిగురించి మాట్లాడుంటిని నేను. లెక్కలు వేసేటప్పుడు ఇంగ్లీషు గురించి ఆలోచించరాదు. ఏ పని మనకు నిర్దేశించబడిందో అదే చేయాలి. మనం ధ్యానం చేయాలంటే ధ్యానమే చేయాలి. ఈ పద్ధతి లో ధ్యానము గురించి ఈ రోజు పలువురు మాట్లాడినారు. దాంట్లో ఉండడమేమిటంటే ఆ సన్నిధానాన్ని తలచుకుంటూ కూర్చోవడమే. భగవత్సన్నిధానాన్ని జ్యోతి రూపంగా తలచుకుంటూ కూర్చోవడమే. ఇంతే మనం చేసేపని ధ్యానం లో. జ్యోతి రూపంలో అనేది అయన ఎప్పుడైతే చెబుతారో, "light" అని అంటారో దానిగురించి వేరే పదంలేదు కాబట్టి అది చెప్పినానంటారు ఆయన. అది కూడా మనకు అనవసరమనిపిస్తుంది నాకు. ఈ రోజు ఉదయం చెప్పినట్టు ఆ హృదయంలో వుండే శబ్దం, అది హరితత్వాన్నే చెబుతున్నది. హరితత్వమనంటే సంరక్షణ ప్రక్రియ. హృదయం గాని పనిచేయకపోతే, ఆ సంరక్షణ ప్రక్రియ గాని లేకపోతే collapse అవుతాము. అది హరితత్వము. సృష్టి బ్రహ్మతత్వమైతే, వినాశనము శివతత్వమైతే, హరితత్వమైతే సంరక్షణము. అదే హరి, ఆ నాదమే పరబ్రహ్మము. మనకు వినబడే ఆ శబ్దమే పరబ్రహ్మము. దానిగురించి ఆయనేమీ చెప్పడు, ఈ మూడు చెప్పేసేసి వూరుకుంటాడు. Meditation అనే పుస్తకములో రేపు మీరు చూస్తారు కూడ. "Where it beats" అంటారు, "light" అంటారు. అంటే మనకు విషయ గ్రాహ్యము, ఇంద్రియ గ్రాహ్యమైన వస్తువులు చెప్పలేదా అంటే చెప్పారు. కానీ అవి ఇంద్రియ గ్రాహ్యములా అంటే కావు. అవన్నీ అతీంద్రియములే. అందుకనే మనము "క్రాంతదర్శిని" అంటాము. మనము చూసేదే క్రాంతమే, ఇంద్రియాతీతము. నిజంగా మీరు గాని ఆలోచిస్తే, మీయొక్క స్థితిని చూస్తే మాత్రం you will feel the presence of the Master always. With authority I can say, every introduced person will feel. కాకపోతే do you like such a feeling? దాంట్లో మీరు నిమగ్నమైపోవడానికి మీరు సిద్ధంగా వున్నారా? మాటల్లో వేదాంతమేదైనా చెప్పొచ్చు. లయం నిజంగ కోరుకుంటున్నారా? మీరు కోరుకొనేదేమిలేదు దాంట్లో, ఇదివరకే వున్నదే అది. మనము నిశ్శబ్ధతపైనే ఎక్కువగా మాట్లాడుతుంటాము మన సంస్థలో. ఈ రోజు కూడా మనం మధ్యాహ్నము ప్రార్థన అయిన తరువాత నిశ్శబ్ధత 1/2 గంట పెట్టుకున్నాము. ఎందుకంటే ఆ నిశ్శబ్ధతలో వుండడమే మనము భగవధ్సన్నిధానములో వున్నట్టు. మాట్లాడడము ఎందుకని అంటే తప్పదు కాబట్టి మాట్లాడటము. We should not disturb silence, unless we can better it. ఇది సాధారణంగా మనం అందరూ ఒప్పుకొన్న ఒక ఆలోచనా సరళి. ఆ నిశ్శబ్ధాన్ని మనం చెఱచ కూడదు. ఎందుకంటే అది దైవముతో చాలా చేరువ ఇంకా ఆప్తమైనదని. నిశ్శబ్ధత అంటే మనము దైవముతో చాలా చేరువ ఇంకా ఆప్తముగా ఉండటము. కాకపోతే నిశ్శబ్ధత నీకు కేవలము శారీరికంగానా, లేకపోతే

మానసికంగా కూడానా. నీ ఆలోచనలు అన్నీ కూడా నిశ్శబ్ధమైపోయినాయా? అంటే అటువంటి నిశ్శబ్ధత చాలా శ్రేష్టము. అటువంటి నిశ్శబ్ధతకే మనల్ని తీసుకొని పోతారు ప్రతియొక్క ధ్యానములో కూడ. ప్రతియొక్క రోజు, ప్రతియొక్క సారి మనము ధ్యానం చేసినప్పుడు మనమూ నిశ్శబ్ధతకు పోతున్నాము. మానసిక నిశ్శబ్ధతకూడా మనము పొందాము. బయట వున్న యింత శబ్ధం కూడా మనకు వినబడదు. ఉన్నట్టుండి శబ్ధమంతా కూడా మరుగైపోతుంది. ఎక్కడా కనబడదు, మనకేదీ వినపడదు. కళ్లు మూసుకొని కలలు కంటున్నామంటే కలలు కనం. కొంతసేపు భావాలుంటాయి, కానీ తరువాత అవి అణగారిపోతాయి, ఏమీ వుండవు. ఈ ప్రాణాహుతి యొక్క చలువవల్ల అంటే తిరిగి ఆ ప్రవాహము ఎందుకుండాలి? భగవంతుడు వున్నాడు కదా, ఇది ఎందుకు నడుమధ్య అనంటే, జ్యోతి వుంటుంది. ఆ దివ్వె మనకు ఉంటూనే ఉంటుంది. కానీ దానికి మనము తైలము అప్పుడప్పుడు యివ్వవలసి వస్తుంది. లేకపోతే ఆ వెలుగు వుండదు. పూర్తిగా అణగారిపోతుందని గాని లేకపోతే ఆరిపోతుందని గాని నేను చెప్పను. అటువంటి తైలాన్ని గురించి మాట్లాడినప్పుడే ""తైలధార అవిచ్ఛిన్న వత్'' అంటారు. భక్తి అనేది ఎట్లా ఉంటుందనంటే తైలధార మాదిరి ఉంటుందనంటారు. ప్రాణాహుతి కూడా అటువంటిదే. మనం ఎంతవరకూ మన గురువు గారిపైన భక్తి, శ్రద్ధలతో వుంటామో అంత తీవ్రంగాను మనకు ప్రాణాహుతి అనుభవానికి వస్తుంటుంది. వివిధ స్థాయిలలో మనం అనుభవిస్తాము. ఇది భావప్రేరితమైనది కాదు. Emotion అంటే ఎప్పుడూ కూడా మనం అర్థము చేసుకోవలసిందేమిటంటే, అవి ఇంద్రియ సంబంధమైనవే. ఎప్పుడైతే బుద్ధిని దాటి మహత్‌కు సంబంధించిన ఒక ప్రవాహము గురించి మాట్లాడుతుంటామో అప్పుడు ప్రాణాహుతి గురించి మాట్లాడుతుంటాము మనం. అంతకంటే క్రింది స్థాయిలో వున్నవన్నీ కూడా భావప్రేరితమైనవే.

అవిచ్ఛిన్నంగా, నిరాటంకంగా మనకు తైలధారవలె దివ్య ధార అలా ప్రవహిస్తుంది కాబట్టి ఈ మూడు రోజులు కూడా మీరు ఏమి చేస్తున్నా you will feel absolutely calm, provided మనం ఆయనవైపు మన బుద్ధిని మరల్చగలిగి వుంటే. అలాకాకుండా యిదే సమయంలో నాకు వేరే పనులున్నాయని పోతే అంతవరకూ మనము నష్టపోతుంటాము.